

(నెట్‌డెస్క్): 'డల్లాస్ కన్వెన్షన్ అండ్ విజిటర్స్ బ్యూరో' ప్రముఖ భారత-అమెరికన్ వర్గ నేత తోటకూర ప్రసాద్‌ను తమ 'నేషనల్ అడ్వైజరీ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్' సభ్యునిగా నియమించింది. ప్రతిష్టాత్మక ఈ పదవికి నియమితులైన ఆసియా సంతతి వారిలో ప్రసాద్ మొదటి వారు. ఆయన ఈ పదవిలో మూడేళ్లుంటారు.

బహుముఖ ప్రజ్ఞాశాలి, వర్గనేత అయిన తోటకూర సుమారు 20 ఏళ్ల నుంచి అమెరికాలో ఉంటున్న ప్రవాస భారతీయ వర్గానికి సేవలు అందిస్తున్నారు. ఆయన అద్భుతమైన సామాజిక వర్గ కార్యకర్త. దార్శనికుడు. సహాయకారి. రాజకీయంగా చురుకైన, పలుకుబడి కలిగిన వర్గనేత. భారత్-అమెరికా మెరుగైన సంబంధాలకు ఆయన కృషి చేశారు. తన పరిధిలో పలువురు ప్రజలకు సాయం చేశారు. ఇమ్మిగ్రేషన్ అంశాలు, వర్ణవివక్ష సమస్యలు, ఆరోగ్యరంగ సమస్యల గురించి పరిష్కారానికి తనవంతు సాయం అందించారు. వర్గ సంక్షేమానికి ఆయన బహుగా తాపత్రయపడ్డారు. సాయం అవసరమైన వారికి వెంటనే ఆపన్న హస్తం అందించేవారు. ఒక గొప్ప వ్యక్తిగా సమాజంలో అన్ని వర్గాల ప్రశంసలను అందుకున్నారు. ఆయన అసాధారణ పౌర నాయకత్వ గుణాలు కలిగినవారు. సామాజిక వర్గ సేవలో పలు విజయాలు సాధించారు.

అమెరికన్ కేన్సర్ సొసైటీ ఆసియన్ సలహా బోర్డులో సభ్యునిగాను, నేషనల్ పబ్లిక్ రేడియోలోను, టెక్సాస్ ఇంటర్నేషనల్ థియేట్రికల్ ఆర్ట్ సొసైటీలోను సభ్యునిగా పనిచేశారు.

డల్లాస్ పోలీస్ చీఫ్ రేసియల్ ప్రొఫైలింగ్ బోర్డు, డల్లాస్ కౌంటీ కమ్యూనిటీ కాలేజ్ డిస్ట్రిక్ట్‌లో సభ్యునిగా పనిచేశారు. ఇండియా అసోసియేషన్ ఆఫ్ నార్త్ టెక్సాస్, తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్ టెక్సాస్ సంస్థలకు అధ్యక్షునిగా సేవలందించారు. ప్రస్తుతం తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా(తానా)కు కార్యదర్శి గాను,

ఇండియన్ అమెరికన్ ఫ్రెండ్‌షిప్ కౌన్సిల్ ప్రధాన కార్యదర్శి గాను పదవి బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

ఆయనకు పలు అవార్డులు కూడా వచ్చాయి.

ఎక్సలెంట్ కమ్యూనిటీ సర్వీస్ అవార్డు, ఇంటర్నేషనల్ కమ్యూనిటీ సర్వీస్ అవార్డు, సేవానిధి అవార్డు, ఉగాది పురస్కారం, బెస్ట్ నాన్-రెసిడెంట్ ఇండియన్ అవార్డు, ఔట్‌స్టాండింగ్ కమ్యూనిటీ సర్వీస్ అవార్డు, స్పెషల్ అప్రీసియేషన్ అవార్డు, నేషనల్ కమ్యూనిటీ సర్వీస్ అవార్డు ఆయనను వరించాయి.